# చేతి తొడుగు

ఒక ముసలివాడు తనకుక్క వెంట రాగా, అడవిలో ప్రయాణం చేస్తున్నాడు ప్రయాణం మధ్యలో పొరపాటుగా 'చేతి తొడుగు' క్రింద పారవేసుకున్నాడు.

సరిగా అప్పుడే ఆ దారిన ఒక ఎలుకపిల్ల వెళుతూ, ఈ చేతి తొడుగును చూడటం తటస్థించింది. అది మెల్లిగా తొడుగుపైకి ఎక్కి కూర్చుంది. "ఆ! ఇదీ నాకు నివాస యోగ్యమయిన స్థలం" అనుకుంది.

## "శ్రీ విరించి"

కాస్సేపయ్యాక ఒక కప్ప ఆ దారినే వచ్చింది చేతి తొడుగును చూచి తక్కున ఆగి "ఎవరిక్కడ బస చేస్తున్నవారు?" అని అడిగింది.

"నేను కిచ-కిచ-ఎలుకను. నీ వెవరు?"

"నేను బెక-బెక కప్పను నన్ను కూడా లోనికి రానివ్వ"

"అలాగే, రా"

కప్పకూడా తొడుగులోనికి చేరుకుంది. ఎలుక ఒకపక్కకు ఒదిగింది ఇద్దరూ తొడుగులో సర్దుకు కూర్చున్నారు

మరికొంత సేపయ్యాక కుందేలు ఆ ప్రాంతాలకు వచ్చింది. తొడుగును చూడగానే ఆగి అడిగింది: "ఇక్కడ ఎవరు బస చేస్తున్నారు?"

"మేము, కిచకిచ ఎలుక-బెక బెక కప్ప! మరి నీ వెవరు?"

"నేను, దౌడుతీసే కుందేలును. నేనుకూడా మీతో కలవనా?"

"అలాగే! తప్పకుండా."

కుందేలుకూడా లోనికి చేరింది. తొడుగులో ముగ్గురూ సర్దుకుని కూర్చున్నారు.

ఇంకా కొద్దిసేపటికి గుంటనక్క ఒకటి ఆ దారినే వచ్చింది. యథా ప్రకారంగా "ఎవరయ్యా, ఈ చేతి తొడుగులో నివసిస్తున్నారు?" అని అడిగింది.

"మేము-ఎలుక, కప్ప,కుందేళ్లం. మరి నీవెవరు?"

"నేనా? నేను నక్కను-నాకు కూడా జాగా ఇస్తారా మరి?"

ఎలుక, కప్ప, కుందేలు ఇంకా బాగా కుదించుక్కూర్చుని, నక్కకు కూడా చోటు చేశాయి.

తరువాత కొద్దిసేపటికి తోడేలు అటువైపు వచ్చింది.

"ఎవరీ తొడుగులో నివాసం?"

"మేం నలుగురం, ఎలుక, కప్ప, కుందేలు, నక్క. మరి నీ వెవరు?"



'బ్రోంకైటిస్ మూలంగా
నా శ్వాసకోశాలలో
మంట పుట్టింది'
కాని పెప్స
శ్వాసబాధను, మంటను వెంటనే
నివారించినవి




పెప్స్ పేబిళ్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సార ములు కలవి, మీరు పెప్సును చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుక, శ్వాస మార్గంగుండా, శ్వాస కోశాలకు కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి, గొంతు పుండు బాధను ఉపశమింప జేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయేంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి

**PEPS**

పెప్స్ గొంతు, రొమ్ము బిళ్లలు
మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు సోల్ ఏజెంటు దాదా & కంపెనీ పార్కుటౌన, మద్రాసు-3




# చేతి తోడుగు

"తోడేలును మరి మీ బసలో నాకూ భాగం ఇవ్వరూ?"

"అంతకంటేనా? లోనికి రా!"

తోడేలు కూడా లోన చేరింది. అయిదుగురూ నర్దుకుని కూర్చున్నారు.

మరి కాస్సేపటికి అడవిపంది అటు వచ్చింది.

"ఎవరిక్కడ?"

"అయిదుగురం, ఎలుక, కప్ప, కుందేలు, నక్క, తోడేలు. మరి నీవెవరు?"

"నేనా? గురగురలాడే అడవి పందిని, నేను కూడా వుంటే మన జట్టు ఇంకా బాగుంటుంది కదూ."

"చూచినవాళ్ళల్లా యీ చేతి తోడుగులో దూరాలనే ప్రయత్నిస్తున్నారు పందీ! నీకు ఇట్లా లోపలికి రావడం సులభం కాదేమో!"

"మరేం ఫరవాలేదులే. నేనెట్లాగో తంటాలుపడి లోపల చేరుకుంటా."

"అలా అయితే రా. కానీ ఎందుకయినా మంచిదని ముందే హెచ్చరిస్తున్నాం."

పందికూడా బలవంతాన లోపల యిరుక్కోగలిగింది. ఏతావతా, చేతితోడుగులో ఆరుగురుఅయ్యారు. ఎవరికీ చీమంత మేర పక్కకు ఒరుగుదామన్నా అవకాశం లేకుండా పోయింది. ఇలా వుండగా, ఒక ఎలుగుబంటి ఆ దారినే వెడుతూ ఆగింది "ఎవరిక్కడ?" అని అడిగింది.

"మేం ఆరుగురం. ఎలుక, కప్ప, కుందేలు, నక్క, తోడేలు, పంది. మరి నీవెవరు?"

(56-పేజీ చూడండి)

## అటలాంటా పందెం

మిలానియన్‌కంటె బాగా ముందుకు వెళ్ళిపోయింది

వారిగమ్యస్థానం బాగా దగ్గరికి వచ్చేసింది. ఇంకొకనిమిషం పరిగెత్తిందంటే ఆ వేళ అటలాంటా తప్పకుండా ఆపందెంలో గెలిచిఉండేదే!

కాని అంతలోనే మిలానియన్ మళ్ళీ ఇంకొక కొంచెం పక్కగా ఆపిల్ విసిరివేశాడు.

అటలాంటా ఇంతకుపూర్వం రెండు ఆపిల్ పళ్లు సంపాదించింది. అయినా ఆ మూడో ఆపిల్ చూడగానే ఆమెకళ్లు చెదిరిపోయాయి. లేత లేత పసిరి పచ్చికలలో అది మరింత తళతళా మెరిసింది.

ఆమె ఆ ఆపిల్ విడిచిపెట్టడానికి ఇష్టంలేక వెంటనే అది చేతిలో ఇరికించుకుంది. అంతలో ఆమె చేతుల్లో ఉన్న రెండు ఆపిల్ పళ్లూ నేలమీద పడిపోయాయి. అవి గబగబా పసిరి పచ్చికలో అటు ఇటు దొర్లిపోయాయి ఆమె మళ్ళీ జాగ్రత్తగా అన్నిన్ని చేతిలో ఇరికించుకుని తలఎత్తి చూసింది.

అప్పటికప్పుడే మిలానియన్ గమ్యస్థానానికి బాగా దగ్గరగా వెళ్ళిపోయాడు.

అయినా అటలాంటా నిరుత్సాహ పడలేదు. గబగబా పరిగెత్తింది.

కాని మిలానియన్ మొట్టమొదటగా గమ్యస్థానం చేరుకున్నాడు. అటలాంటా ఒక్కక్షణంలో వెనకపడిపోయింది. మిలానియన్ గెలిచాడు.

అటలాంటా ఓడిపోయింది. కాని మిలానియన్‌పై ఆమె అనురాగంమాత్రం ఆ పరుగు పందెంలో రెగ్గింది. వెంటనే అటలాంటా మిలానియను లిద్దరికి మహా వైభవంగా వివాహం జరిగిపోయింది. ★

## [illegible]

(10-వ పేజీ తరువాయి)

(టంకు టెలిఫోనులో మాట్లాడవలసి ఉంటుంది. సమాధానాలు తయారుచేసేందుకు ఉద్యోగులు ఎక్కువసేపు (ఓవర్ టైమ్) పని చెయ్యాల్సి ఉంటుంది. ఇంతా చేసి సమాధానసమయంలో ప్రశ్న వేసిన సభ్యుడే గైరు హాజరవుతాడు, సమాధానమివ్వాల్సిన మంత్రి అయిదునిమిషాలాలస్యమైతే సభలో గగ్గోలు జరుగుతుంది. ఏ కారణం చేతనైనా ఆ మంత్రి హాజరు కాకపోతే ఇహ చెప్పనక్కరలేదు.

పార్లమెంటుకు రాకపోవడం కొందరు సభ్యులకు అలవాటుగా పరిణమించింది. ముఖ్యంగా ప్రశ్నలు వేసిన సభ్యుడు హాజరు కాకపోతే అతన్ని మందలించడానికేదైనా మార్గాలాలోచించాలి ★

## చేతితొడుగు

(48 వ పేజీ తరువాయి)

"నేనా? నేను ఎలుగుబంటిని. మీరు ఆరుగురు వున్నా, నేను కూడా తోడు వుండటం బాగుంటుందనుకుంటాను?"

"ఎట్లా సాధ్యం? మేం ఆరుగురమే దానితో యిరకాటంగా కూర్చున్నాం. ఇంక, చీమ; దోమ కాని దూరేంత సందయినా లేదు."

"ఎందు కుండదు? ప్రయత్నిస్తే సరి——"

"నీ యిష్టం. కాని యిక్కడ అప్పుడే ఆరుగురం వున్నామని మరిచిపోకు."

ఎలుగుబంటి కూడా లోనికి చొరబడింది. ఇప్పటికి చేతితొడుగులో ఏడుగురు అయ్యారు. తొడుగు ఇప్పుడో ఇంకో కాసేపటికో పగిలిపోయేట్టుంది.


ఈలోపల ఆ ముసలివాడు తన చేతితొడుగు ఎక్కడో దారిలో జారవిడుచుకున్నానని గమనించాడు. దానికోసం వెనక్కు వెళ్లి వెదికితీరాలని నిశ్చయించుకున్నాడు. నడిచినంతమేరా మళ్లీ వెనక్కు నడుస్తున్నాడు. కుక్కకూడా జోరుగా పరుగెడుతోంది. చిట్టచివరకు మంచులోపడి దొర్లుతున్న చేతితొడుగు కనపించింది. కుక్క 'భౌ, భౌ' మని మొరగసాగింది.

చేతితొడుగులోని యేడుగురు మిత్రులూ ఈ మొరుగుడుకు విపరీతంగా భయపడ్డారు. ఒక్కొక్కళ్ళే బయటకు దూకి పిక్కబలం కొద్దీ దౌడు తీశారు.

ఇంతలో ముసలివాడు అక్కడకు చేరుకుని తన చేతితొడుగు ఎత్తితీసుకున్నాడు. అక్కడితో కథ ముగిసింది ★

[యుక్రేనియన్ జానపద కథ]

FZY-35 TEL



**Zam-Buk**

జామ్-బక్
పుండు బాధిత
పాదములను త్వరలో
శమన పర్చును

• అమూల్య సుగుణములన్నిటితో గూడిన జామ్-బక్, ప్రపంచంలో కల్లా అత్యుత్తమ చర్మ ఆయింట్మెంట్. జామ్-బక్ చర్మ రంధ్రములలో నికిపోయి, బాధిత పాద కరములను శమన పర్చును ము వాపును నిరోధించును



-బక్ ఇతర
చర్మ వ్యాధులన్నిటికిన్ని గాయములకు కూడ
అద్భుత నివారిణి.

అంతు క్రొవ్వు దీనిలో కలవలేదని గ్యారంటీ చేయబడినది
అన్ని మందుల షాపులందునూ దొరకును.

సోల్ ఏజంట్లు దాదా & కంపెనీ,
86, నైనప్పనాయక్ వీధి, మద్రాసు -3

కలవరపడు స్త్రీలకు



"కుమారి" (మాత్రలు)
మరువకండి మీ ఆరోగ్యం రక్షించును. చింతఅవసరం
వెల (పొడి) రు. 3/-
(స్పెషల్)
(ఎక్స్ట్రా స్పెషల్)
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Pauliappan st. Seven wells
Madras - 1.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.